
# కోరిక

-చెరుకూరి వెంకట్రావు



వేసవికాలపుటెండ. మధ్యాహ్నాం పన్నెండున్నర. సికింద్రాబాదు రైల్ నిలయం ఎకౌంట్సు ఆఫీసులో సీనియర్ గుమాస్తాగా పనిచేస్తోన్న మురళి లంచ్ అవర్లో రైల్వే క్యాంటీనులో అప్పుడే భోంచేసి బయటకి వచ్చాడు.

"బాబూ... రెండు రోజులనుంచీ భోజనం లేదు. భోజనం పెట్టించండి. బాబూ... మీకు పుణ్యముంటుంది..." అంటూ వినబడింది ఓ ఆడగొంతుక.

మురళి పక్కకి తిరిగి ఆమెని చూశాడు. ఆమె వయస్సు అరవైపైనే ఉండొచ్చనుకున్నాడు. మొహాన బొట్టులేదు. తల ముగ్గుబుట్టలాగుంది. కట్టుకున్న చీర ఏమంత మాయకపోయినా అక్కడక్కడా చిరుగులు కనిపిస్తున్నాయి.

ఆమె చూపులు చాలా దీనంగా ఉన్నాయి. పరికించి చూస్తే బతికి చెడ్డమనిషిలా కనిపిస్తూంది అనుకుంటూ, "మీదేవూరమ్మా...." అంటూ పలకరించాడు మురళి.

స్వతహాగా మురళికి కథలు రాయడం హాబీ. తెలుగు వీక్లీలలో ఓ ఆరు కథలదాకా ప్రచురితమయ్యాయి. ఆఫీసులో తనకొలీగ్సంతా తనకి "కథల మురళి" అనే బిరుదు కూడా ఇచ్చేశారు. ఈ ప్రోత్సాహంతో ఏవేవో కొత్త టాపిక్సు గురించి ఐడియాలు ఆలోచిస్తూ ఎప్పుడూ అదో లోకంలో ఉంటాడు.

ఈమెను చూస్తుంటే వెనక ఏదో కథ ఉండి ఉండొచ్చు... అనుకుంటూ మురళి..

"పోన్లెండి... తర్వాత చెప్పొచ్చు.... క్యాంటీన్లో ముందు భోంచెయ్యండి..."

అంటూ ఆవిడని క్యాంటీ ను లోపలికి తీసుకెళ్ళి తనగెస్ట్గా భోజనం పెట్టించాడు.

"భగవంతుడు నిన్ను చల్లగా చూస్తాడునాయనా. అన్నదానం చేశావు. నీకు పుణ్య మొస్తుంది..." అంటూ ఆవిడ అశీర్వదించింది.

"అదిసరేనండి... కానీ మీదేవూరో చెప్పలేదు..." అంటూ తనచేతివాచీ చూసుకున్నాడు మురళి

"మీ ఆఫీసుకి టైమవుతూంది నాయనా..." గుర్తు చేసింది.

"ఇంకా పది నిమిషాలుందిలెండి... ఫర్వాలేదు. మీ వివరాలుచెబితే నాకు చేతనైనసాయం చేస్తా..." అంటూ ఆమె వివరాలు తెలుసుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాడు మురళి.

"నాది..." అంటూ ఏదో నసుగుతూంది ఓ మూల అభిమానంతో కృంగిపోతూ.

"చెప్పండమ్మా... ఫర్వాలేదు..."

"అదంతా ఓ కథబాబూ... చాలా సమయం పడుతుంది..." తప్పించుకోబోయింది. "అయితే ఓ పది నిమిషాలు ఇక్కడే ఉండండి. ఈ పూటసెలవు

పెట్టివస్తా. మా ఇంటికి తీస్కువెళతా... తీరిగ్గా మాట్లాడుకోవచ్చు..." అంటూ హుషారుగా తను రాయవలసిన ఓ కథకు మంచి టాపిక్ దొరకొచ్చుననుకుంటూ తిన్నగా ఆఫీసుకెళ్ళి ఆ పూట సెలవుపెట్టి వచ్చి ఆ ముసలావిడని తన ఇంటికి ఆటోలో తీసుకెళ్ళాడు మురళి.

ఆటో వాణ్ణి పంపించేసి తను ఇంటి తాళం తీస్తూంటే "ఇంట్లో ఎవరూలేరా బాబూ... నీకింకా పెళ్ళికాలేదా" అంటూ అడిగింది.

"లేకేం మామ్మగారూ... నా భార్య ఊళ్ళో ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూంది... ఓ అబ్బాయి, ఎనిమిదేళ్ళు. ఈ పక్కవీధిలోనే ఇంగ్లీసు మీడియం స్కూల్లో చదువుతున్నాడు..." అంటూ తలుపుతీసి మామ్మగారిని లోపలికి వచ్చి కూర్చోమన్నాడు మురళి.

"మీ అబ్బాయి, మీ ఆవిడా ఎప్పుడొస్తారు." అంటూ కింద కూర్చోబోతూంటే...

"అ..హ...హ.. కుర్చీ మీద కూర్చోండి మామ్మగారు. తప్పులేదు. మా ఆవిడ సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో వస్తుంది. బస్సులు దొరకాలిగా. కుర్రాడు మూడున్నరకల్లా వచ్చి పక్కవాళ్ళ పిల్లలతో నేనుఆఫీసు నుంచి వచ్చేదాకా ఆడుకుంటూ ఉంటాడు." అంటూ మళ్ళీ...

"ఇంతకీ మీరీ పరిస్థితికి రావడానికి కారణం... మిమ్మల్ని చూస్తుంటే బ్రాహ్మణుల్లాగున్నారు. మీకీగతి... అంటే..."

"అడుక్కునే గతేమిటా అని అడగాలనుకుంటున్నావు. కదూ నాయనా! ఆకలితో ఉన్నదాన్ని... అన్నం పెట్టి ఆదరించి ఇంటిక్కూడా తీసుకొచ్చావు ఈ ఆడుక్కునేదాన్ని. నీ దగ్గర దాపరికమెందుకు నాయనా? నాకీ గతి పట్టించిన ఆ మహానుభావుడు నా కొడుకే ఇప్పుడు లేడు బాబూ.. చచ్చిపోయాడు. రెండేళ్ళ క్రితం. పోయేటప్పటికి నీ వయస్సే ఉండొచ్చు ఒకటి రెండేళ్ళటూ ఇటుగా..." అంటూ మామ్మగారు తన చీర కొంగుతో కళ్ళొత్తుకుంది.

"బాధపడకండి మామ్మగారు. మీకేం భయంలేదు. నాకు చేతనైన సహాయం చేస్తా..." చెప్పాడు మురళి.

"ఏమిటో నాయనా... ఆ రోజులు తలుచుకుంటూంటే కడుపు తరుక్కుపోతూంది. నాకు ఒక్కడే కొడుకు. చాలా కాలం తర్వాత పుట్టాడు.

ఒక్కడే కావటంచేత చాలా ముద్దుగా పెరిగాడు వాణ్ణి వాళ్ళ నాన్నగారు మరీముద్దుచేసేవారు. ఆ ముద్దే మా కొంప ముంచింది.

మావారు వాడు అడిగిందల్లా తెచ్చిఇచ్చేవారు లేదనకుండా. ఆ ఊళ్ళోనే దగ్గరలోనే ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో చేర్పించాం.

మిగతా పిల్లలతో నడిచి వెళ్ళేవాడే. కానీ వాళ్ళ నాన్నగారు వాణ్ణి తన భుజాలమీదెక్కించుకొని వాడి రెండుకాళ్ళూ ఆయన గుండెలకి తగులు తూంటే మురిసిపోతూ మరీ స్కూల్లో దిగపెట్టేవారు.

వీధిలో వాళ్ళంతా చూసి నవ్వుకునేవారు. ఆ వీధిలోనే ఉంటూన్న ఓ ముసిలాయన ఓ రోజు సాహసించి, "రామ్మూర్తీ, నీ గుండెలకి తగులుతూన్న ఆ చిన్ని పాదాలే రేపు పెద్దయ్యాక నీ గుండెల్ని నిర్దాక్షిణ్యంగా తంతాయి. కాస్త నీ ముద్దు తగ్గించి నడిపించి తీసుకెళ్ళు స్కూలుకి." అనేవాడు.

ఆ ముసిలాయన మాట పట్టించుకోకుండా మా వాణ్ణి మా పక్కవీధిలోంచి స్కూలుకి ఎత్తుకుని తీసుకెళ్ళడం మాత్రం మానలేదు వాళ్ళ నాన్నగారు.

కుర్రాడి ముద్దు ఎంతవరకొచ్చిందంటే చివరకు స్కూల్లో పిల్లలను కొట్టడం, వాళ్ళు దాచుకొనే పెన్సిళ్ళూ, పుస్తకాలూ దొంగిలించి ఇంటికి పట్టుకొచ్చే దాకా వచ్చింది.

వాడి నాన్నగారు వాణ్ణి పట్టించుకోనేవారు కారు. నేనే కేకలేసే దాన్ని. అప్పుడప్పుడు కొట్టేదాన్ని. పైపెచ్చు వాళ్ళ నాన్నగారు కుర్రాడేదో ఘనకార్యం చేసిన వాడిలా నాకేసి చూసి నన్నే కేకలేసేవారు.

స్కూల్లో పిల్లలు హెడ్‌మాస్టరుకి రిపోర్టుచేసేవారు. హెడ్ మాస్టరు కుర్రాణ్ణి పిల్చి కేకలేసేవారు. కొట్టేవారు కూడా. అయినా వాడి దుందుడుకుతనం మానలేదు.

ఆఖరుకి ఓరోజు స్కూలు కెళ్ళనని మారాంచేశాడు. వాళ్ళ నాన్నగారూ నేనూ నచ్చచెప్పి చూశాం. నేను చెయ్యిచేసుకున్నానుకూడా. ఏం చేసినా స్కూలుకి ససే మీలా వెళ్ళనన్నాడు.

ఇకవాడి నాన్నగారు ఏంచేయలేకపోయారు. చివరకు వాణ్ణి స్కూలు మానిపించేశారు. జులాయిగా ఊళ్ళో ఉన్న ఆకతాయి కుర్రాళ్ళతో తిరిగేవాడు.

ఇలాగే కాలం గడిచి వాడికి ఇరవై ఏళ్ళొచ్చాయి. తాగుడూ, జూదం, చిన్న చిన్న దొంగతనాలు వాళ్ళ స్నేహితులతో కొట్టుకోవడాలూ. ఒక టేమిటిబాబూ... అన్ని గుణాలూ అబ్బాయి. కుర్రాడు పాడైపోయాడనే ఏడుపు తప్ప ఏం చేయలేకపోయేదాన్ని.

## అదా సంగతి!

"సుధాకర్! నేను మీ అమ్మాయి అత్తగారింటికి వెళ్ళొచ్చాను, నీ కూతురుకి డోకులొస్తున్నాయట"

"ఓహో! అప్పుడేనా?"

"అదికాదయ్యా! నీ అల్లుడు మటన్, చికెన్ తింటాడట. అది నీ కూతురు కు గిట్టదట..."

-నానక్‌సింగ్
నిజామాబాద్.

ఓరోజు మధ్యాహ్నం ఆయన వంటింట్లో కూర్చొని ఆరోజు తెచ్చిన బియ్యాన్నీ, కూరగాయలనీ, చిల్లర డబ్బులనీ వేరుచేస్తూ నాతో ఏదో మాట్లాడుతున్నారు.

మా కుర్రాడు అప్పుడే వీధిలోంచొచ్చి ముందు గదిలో అమాంతం పడిపోయాడు. నేనూ, వాళ్ళ నాన్నగారూ ఆ చప్పుడు విని వంటింట్లోంచి పైకొచ్చి చూద్దుంకదా...

కుర్రాడు కిందపడి లుంగచుట్టుకుపోతున్నాడు. "నొప్పి... నొప్పి... కడుపులో నొప్పి..." అంటూ ఒకటే ఏడుపు. ఊళ్ళో ఉన్న డాక్టరుగారిని తీసుకొచ్చారు ఆయన.

డాక్టరుగారు కుర్రాణ్ణి పరీక్షించి "అయ్యో... మీరు త్వరగా హైదరాబాదు తీసుకువెళ్ళాలి. లివరు బాగా దెబ్బతింది. ఈ కుర్రాడి సంగతినాకు బాగా తెలుసు. తాగుడుకి బాగా అలవాటుపడ్డాడు. అందాకా ఓ ఇంజెక్షను, మాత్రలు ఇస్తా..." అంటూ ఇంజెక్షను తయారుచేస్తూంటే తిరిగి కుర్రాడి కడుపు నొప్పి ఎక్కువై కళ్ళు తేలేశాడు.

డాక్టరు గారు పరీక్షించి పెదవి విరిచారు.

వాళ్ళ నాన్నగారు వాడి గురించి బెంగెట్టుకుని మంచాన పడ్డారు. ఎన్ని మందులిప్పించినా లాభంలేకపోయింది. మంచంమీద పదిరోజులున్నారో లేదో, ఓ రోజు తెల్లారగట్ల... 'ఏమే'...అంటూ నన్ను పిలుస్తూ ఏం చెప్పకుండానే ప్రాణం విడిచారు." చీర చెంగుతో కళ్ళొత్తుకుంటూ చెప్పింది మామ్మ.

మురళి కలగచేసుకుని "మీకింకెవరూ లేరా మామ్మగారూ..." అంటూ అడిగాడు.

"లేకేం నాయనా. దూరాన మా అన్నయ్య ఉన్నాడు. వాడికి నేనిచ్చిన ఎడ్రస్‌కి టెలిగ్రాం ఇచ్చారు మా ఇంటి పక్కాయన.

వాడొచ్చేటప్పటికి చాలా ఆలస్యమవుతుందని ఆ వీధివాళ్ళే చందాలు పోగుచేసుకొని శవానికి దహన

# సన్నబడిన కుమార్‌సాను



హిందీలో క్రేజీ సింగర్‌గా మంచి ఫాలోయింగ్‌ని సంపాదించుకున్న కుమార్‌సాను ఈ మధ్య బాగా లావయ్యాడు.

ఆ సంగతి తొందరగానే గ్రహించిన కుమార్ సాను వెంటనే సన్నబడ్డానికి కావలసిన చర్యలు తీసుకున్నాడు. ఇప్పుడు అనుకున్న ది సాధించాడు.

ఇండస్ట్రీలో వాళ్ళు చాలా మంది కుమార్ సాను ను ఇప్పుడు 'స్లిమ్ సాను' అని ముద్దుగా పిలుస్తున్నారట. -మౌర్య.

సంస్కారాలు చేశారు. ఆ రెండోరోజుకి అన్నయ్య ఒక్కడే వచ్చాడు. వదిన రాలేదు.

దినాలయ్యాకే అన్నయ్య నాతో... "చెల్లెమ్మా...నాతో వచ్చెయ్యి... కొంతకాలంపాటు నాతో ఉండు."

"నేను కాస్సేపు ఆలోచించి "సరే... నీ ఇష్టం అన్నయ్యా..." అన్నా.

అన్నయ్య ఇంట్లో ఓనెల్నాళ్ళు బాగానే గడిచేయి. అన్నయ్య దగ్గర మాత్రం ఎన్నాళ్ళుంటాను అనుకొనేదాన్ని అప్పుడప్పుడు. వదిన కొంత కోపిష్టి, దుడుకు మనిషి. అప్పుడప్పుడు ఏ పిల్లిమీదో ఎలకమీదో పెట్టి సూటీపోటీ మాటలంటూండేది. నాకు మొదట్లో ఆశ్చర్యంగానూ, వింతగానూ ఉండేది.

'ఇన్నాళ్ళూ బాగానే ఉండేదే... ఇప్పుడేమిటి ఇలా మారిపోయింది వదిన...' అనుకుంటూ ఉండేదాన్ని.

నేను వాళ్ళు పడుకునే గదిపక్కనే వరండాలో చాపేసుకొని పడుకునేదాన్ని. ఆరోజు రాత్రి నిద్ర పట్టలేదు. మేలుకొనేఉన్నా. వాళ్ళ గదిలోంచి అన్నయ్య వదినెల మాటలు వినిపిస్తున్నాయి మంద్రంగా.

"ఇంకెన్నాళ్ళుండీ... ఈ ముసిలావిడ ఇక్కడ ఉండేది. వచ్చినెలపైనవుతుంది."

"ఇప్పుడేమైంది లక్ష్మీ... ఉండనీ... ఏ దిక్కూలేదు. అయినా నా స్వంత చెల్లెలే కదా! ఇప్పుడావిడ ఎక్కడకు పోతుంది. అసలీబుద్ధి నీకిన్నాళ్ళూ లేనిది ఇప్పుడెక్కడ నుంచి వచ్చింది. ఎవరైనా చెప్పి చేపట్టారా..." అంటూ వదిన్ని కేకలేస్తున్నాడు అన్నయ్య.

"అది కాదండీ..." అంటూ వదిన అనబోతూంటే.

"ఇంకేం నాకు చెప్పొద్దు. నా చెల్లెలు ఇక్కడే మన దగ్గరే ఉంటుంది. ఇక మీదట ఆ ప్రస్తావన తేవద్దు... జాగ్రత్త..." అంటూ మళ్ళీ హెచ్చరించాడు వదిన్ని అన్నయ్య.

"ఇంతమట్టుకొచ్చాక నేను మాత్రం ఎలాగుండగలనీ ఇంట్లో... అన్నయ్య పొద్దున్న డ్యూటీకి పోయి ఏ రాత్రో వస్తాడు. ఇంక రోజల్లా ఉండేది మేమిద్దరమేగా ఇంట్లో. పిల్లలు కూడా స్కూళ్ళకిపోయి సాయంత్రం వస్తారు. వదిన ఏం ప్రళయం లేవదీస్తుందో ముందు ముందు నా మూలాన వాళ్ళిద్దరూ తగువులాడుకోడమెందుకూ! ఇక్కణ్ణుంచి పోతేమంచిది..." అనుకున్నా.

రెండోమారు ఆలోచించా. నా బట్టలు మూటకట్టుకుని ఆ రాత్రే తిన్నగా రైలుస్టేషనుకి వచ్చేసా. ఓ గంట కూర్చున్నా. ఎక్కేసా...

దగ్గర టిక్కెట్టు లేదు. ఎక్కడ దింపేస్తే అక్కడ దిగిపోవచ్చనే ధైర్యం వచ్చింది. అదేమిటో ఎవ్వరూ టిక్కెట్టు అడగలేదు. తెల్లారేటప్పటికల్లా అదేదో పెద్ద స్టేషను వచ్చినట్లుంది. అంతా మనుషులు. హడావిడిగా తిరిగేస్తున్నారు. అడిగితే ఇది హైదరాబాదు అన్నారు. ఎప్పుడో వినడమేగాని చూళ్ళేదు. ఆశ్చర్యం వేసింది ఆ జనాన్ని చూసి..."

అంటూ ఇంకా చెప్పబోతూంటే...

"సరే... ఆ తర్వాత మీరు ఈ వృత్తి మొదలెట్టారు... అవునా..." అడిగాడు మురళి మామ్మగార్ని.

జవాబు చెప్పలేదు. తల వంచుకుంది.

ఇంతలో లక్ష్మి వచ్చింది.

"లక్ష్మీ... ఈ మామ్మగారు" అంటూ మురళి ఏదో చెప్పబోతూండగా...

"ఉండండి. ముందు లోపలికెళ్ళి మొహం కడుక్కొని, చీర మార్చుకొని టీ తీసుకొస్తా..." అంటూ లోపలిగదిలోకి వెళ్ళిపోయింది లక్ష్మి.

ముగ్గురూ కలిసి టీ తాగుతూ,

"లక్ష్మీ... ఈ మామ్మగారు..." అంటూ ఆరోజు రైల్వే క్యాంటీను దగ్గర కనిపించినప్పటినుంచీ మామ్మగారి ఆవేదనంతా ఓ కథలా చెప్పుకొచ్చి ముగించేడు మురళి.

"అవునూ... మనకిన్నాళ్ళూ పిల్లాడినీ చూసు కోడానికి, ఇంటిపట్టున ఉండడానికీ ఓ పెద్దావిడ ఎవరైనా ఉంటే బాగుణ్ణని మనం అనుకుంటున్నాం కదా... మీ తరపునా, నా తరపునా అలాంటి వాళ్ళులేరని కూడా అనుకుంటున్నాంగదా..."

లక్ష్మి జ్ఞాపకం చేసింది మురళికి.

"అవును లక్ష్మీ... బాగా జ్ఞాపకం చేశావు." అంటూ మామ్మగారికేసి తిరిగి.

"మామ్మగారూ.. మీరేం అనుకోకపోతే నాదో సలహా..."

"ఏమిటి బాబూ..." అడిగింది.

"చూడండి మామ్మగారూ... మీరు మాకు తల్లిలాంటి వారు. మేమిద్దరం పొద్దున్నే ఉద్యోగాలకి పోయి సాయంత్రానికి ఇంటికి చేరుకుంటాం కదా! అలాగే పిల్లవాడు కూడా స్కూలుకిపోయి వాడూ, సాయంత్రానికే వస్తాడు. అంచేత మేమిద్దరం మిమ్మల్ని కోరేదేమిటంటే మీరు మా దగ్గరే ఉండి ఇల్లు చూసుకొంటూ ఇక్కడే కాలక్షేపం చెయ్యమని. మీకే లోటూ రాకుండా చూసుకునే బాధ్యత మాది. ఏమంటారు... మామ్మగారూ..." మురళి మాటలు పూర్తి అవ్వనేలేదు.

"బాబూ... నువ్వు నా అబ్బాయిలాంటి వాడివి... నీ లక్ష్మి నా కోడలు లాంటిది. గతిలేక అడుక్కుతింటూ బ్రతుకున్న దాన్ని. నాకు అన్నం పెట్టి ఆకలి బాధ తీర్చిన వాడివి. నీ సలహాకి అడ్డుచెప్పే ధైర్యంలేదు నాయనా నాకు. ఒక్కడే కొడుకు కదా అని ముద్దుగా పెంచితే వాడు చెడు సహవాసాలతో, దిక్కుమాలిన చావు చచ్చాడు. ఆయన బెంగతో మంచాన బట్టి వెళ్ళిపోయారు. ఏ దిక్కూలేనిదాన్ని... మీరే నా కొడుకూ కోడలూ అనుకుంటూ మీ దగ్గరే నా జీవితం గడిపేస్తా... నా కొడుకుని నేనెలాగూ సరిగ్గా పెంచుకోలేక పోయాను. కనీసం మీ బాబునైనా నా ఆశలకి అనుగుణంగా పెంచుతాను నాయనా."

అంటూ మామ్మగారు మురళి కాళ్ళమీద పడబోతూంటే, "తప్పు... మామ్మగారూ.. మీరలా మాకు దణ్ణం పెట్టడం మాకు మంచిదికాదు. మాకు ఆయుక్షీణం..." అంటూ లోపలి గదిలోకి తీసుకెళ్ళింది ఏడుస్తూన్న మామ్మగార్ని లక్ష్మి.

★